# ఎక్కువ ధరకు అమ్మితే లైసెన్సు రద్దు..

**- జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ - విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త :** విత్తనాలు అధిక ధరలకు విక్రయించినా రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదులు, బిల్లులు ఇవ్వకపోయినా డీలర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ హెచ్చరించారు. మహబూబ్‌నగర్‌అర్బన్ మండలంలో విత్తన దుకాణాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్ విత్తన డీలర్లకు కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. విత్తన డీలర్లు ఎవరైనా రైతులకు ఎమ్మార్పీ ధరకన్నా ఎక్కువకు అమ్మితే వారిపై విత్తన చట్టం 1966, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983 ప్రకారం తగు చర్యలు తీసుకోవడమే కాకుండా వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు కొన్న ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరి అందజేయాలన్నారు. లైసెన్సులు కలిగిన డీలర్లు మాత్రమే విత్తనాలు అమ్మాలన్నారు. తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి శ్యాంయాదవ్ పాల్గొన్నారు.



# వైద్యఆరోగ్యదినోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర, జూన్ 14 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం వైద్యఆరోగ్యదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఆశవర్కర్లకు, ఏఎన్ఎంలకు చీరలు పంపిణీ చేశారు.. అలాగే బిపి కిట్లను అందజేశారు. రాష్ట్ర తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతున్నదన్నారు. వైద్యరంగానికి కూడ తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గంలోని దాదాపు 80 మందికి రూ.23లక్షల,17వేల,840ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ఆల అందజేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగారి శ్రీకాంత్‌యాదవ్‌లతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు..

**ఉట్కూర్, జూన్ 14 ప్రభాతవార్త :** ఉట్కూర్‌లో గురువారం ఉదయం 7 గం.ల నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా పల్లె ప్రకృతివనం, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, తెలంగాణ క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం సందర్శించి గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న అనంతరం 9 గం.లకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. అదేవిధంగా పల్లె ప్రగతి గ్రామసభ, ఓడిఎఫ్+గ్రామ సభలు కార్యక్రమాలు ఉంటున్నాయి. అనంతరం పల్లె ప్రకృతి వనం దగ్గర వనభోజన కార్యక్రమం ఉంటుంది. కావున గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, డీలర్స్, అంగన్‌వాడి టీచర్స్, ఆశ కార్యకర్తలు, యువతీ యువకులు, మహిళా ఎపిఎం, మహిళ విఓఎలు, మహిళ సమాఖ్య సభ్యులు, ప్రజా ప్రతినిధులు సమయానికి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి సుమలతరెడ్డి తెలిపారు.

# పీయూలో పాటల పోటీలు..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాలమూరు యూనివర్సిటీలో బుధవారం పాటల పోటీలు నిర్వహించారు. గత నాలుగు రోజులుగా విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక, రాజకీయ, ఆర్థిక, భౌగోళిక, సాహిత్య అంశాలకు సంబంధించిన అవగాహనతోపాటు ఉత్సాహబ వాతావరణం కల్పించే దిశగా పాటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేలా కృషి చేస్తామన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తెలంగాణ ఉద్యమం, అభివృద్ధి, సంస్కృతి, కళలకు సంబంధించిన వివిధ పాటలను ఆలపించారు. కార్యక్రమాన్ని డా. భూమయ్య, గాలెన్న, శివకుమార్‌సింగ్, సుదర్శన్‌రెడ్డి, పీఆర్‌వో డా. అర్జున్‌కుమార్, డా గౌడ్ పర్యవేక్షించారు.

# ఆడబిడ్డల పెండ్లికి అభిమన్యురెడ్డి ఆర్థికసాయం..

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం కొర్రతండా గ్రామ పంచాయతీలోని బదిలీ తండాకుచెందిన రంగ్యానాయక్ కూతురు లలిత వివాహానికి బీఆర్ఎస్ యువ నేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈ మేరకు అభిమన్యు యువసేన సభ్యులు బుధవారం కల్యాణ మండపంపై పెండ్లి కూతురుకు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు నాయక్, సేవ్యా, చందర్, రెడ్యా, రవి, శ్రీను, శంకర్, జీవన్ పాల్గొన్నారు. అదేవిధంగా రాజాపూర్ మండలం దొండ్లపల్లి గ్రామానికి చెందిన కావలి నర్సింహులు కూతురు శ్రావణి వివాహానికి రూ.10వేలను అభిమన్యు యువసేన సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీదేవిరంజిత్‌గౌడ్, ఆంజనేయులు, రామాంజనేయులు, మురళి, రాము, నాగరాజు, రమేశ్. అంజి, శివకుమార్, నరేష్ పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థికసాయం..

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు శాంతినగర్‌కులో మంగళవారం కరెంట్ రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీ రవీందర్ కరెంట్ రాములు ఇంటికి వెళ్లి ఆయన పార్థీవదేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో రాములు అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చైతన్య, హరికృష్ణగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నేత దోరెపల్లి రవీందర్, వార్డు సభ్యులు దాము, మల్లేష్, నిజాం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ కరెంట్ రాములు మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఆయన అకాల మరణంపై ప్రగాడ సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు.



# బంగారు పతకాలు సాధించిన కరాటే విద్యార్థులు

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త :** జూన్ 11వ తేదీన విశాఖపట్టణం, గాజువాకలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో మంచి క్రీడా ప్రతిభను కనబరిచి బంగారు, వెండి పతకాలు సాధించారు. మత్స్యకార సంఘ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ కరాటే సాధన చేయడం వలన మానసిక ఉల్లాసము, శరీర దారుఢ్యము, సంఘంలో గౌరవము, అదేవిధంగా మంచి క్రమశిక్షణతో పాటుగా చదువులో చురుకుదనం అందుకొరకే ప్రతి ఒక్కరు ఈ కరాటే శిక్షణ తీసుకోవాలని వారు తెలిపారు. అనంతరం బంగారు పతకాలు సాధించిన విద్యార్థులలో వంశీ, అన్సర్, వినయ్‌లకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ డ్రాగన్ షోటోకాన్ కరాటే డు స్పోర్ట్స్ వ్యవస్థాపకులు సలాంబిన్ ఉమర్‌ను అభినందించారు. నిరంతరం కరాటేలో మంచి క్రమశిక్షణను నేర్పుతున్న సలాంబిన్ ఉమర్, కరాటే చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, టోర్నమెంట్ ఇంఛార్జి ఎండి సలీంలను వారు అభినందించారు. కార్యక్రమంలో రేడియంట్ పాఠశాల డైరెక్టర్ అంజిరెడ్డి, ప్రిన్సిపల్ బాల్‌రెడ్డి, కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# దేవరకద్రలో ఘనంగా నాగశిల ప్రతిష్ఠాపన..

**- వేప,రాగి చెట్లకు కళ్యాణం**
**- వైభవంగా హోమం**

**దేవరకద్ర, జూన్ 14 ప్రభతావార్త:** దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం నాగశిల ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నెల 13న ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పురోహితులు, హమాలిసంఘం సభ్యులు, పట్టణ ప్రజలు, భక్తుల అధ్వర్యంలో ఈ మహోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో నాగశిల ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే వేప, రాగి చెట్లకు కళ్యాణం నిర్వహించారు. హోమం నిర్వహించారు. సాంప్రదాయరీతిలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు. దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవం సందర్భంగా దేవతామూర్తులను రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్రలో నాగశిల ప్రతిష్ఠాపన మహోత్సవాలు ముగిశాయి.



హోమం నిర్వహిస్తున్న భక్తులు



అలంకరణలో దేవతామూర్తులు



నాగశిలను ప్రతిష్టిస్తున్న పురోహితులు,భక్తులు

**సర్పంచ్ పూజలు..**

దేవరకద్రలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం సర్పంచ్ కొండ విజయలక్ష్మీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు ఆమె పై అక్షింతలు చల్లి ఆశిర్వచనం పలికారు.

**ఎల్‌వోసీ అందించి.. బాలుడికి భవిష్యత్తునిచ్చి..**

# నానికి నడక నేర్పిన ఎమ్మెల్యే ఆల..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త :** పుట్టుకతో కాలు వంకరపోయి నడవలేని స్థితిలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి దీనపరిస్థితి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి రావడంతో వెంటనే స్పందించి సీఎంఆర్‌ఎఫ్ అందజేసి బాలుడి భవిష్యత్తుకు బాటలు వేశాడు. వివరాల్లోకి వెళ్తే..మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రాజు కుమారుడు నాని పుట్టుకతో కాలు వంకరపోయి నడవలేని దీనస్థితిలో ఉండిపోయాడు. దీంతో బాలుడు సమస్య కుటుంబానికి భారం కాగా దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. చాలా దవాఖానల చుట్టూ తిరిగినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో ప్రైవేట్‌లో లక్షల రూపాయలు వెచ్చించలేక ఏమీ చేయలేక నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. విషయం ఎమ్మెల్యే ఆల దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించారు. ఎంత ఖర్చయినా బాలుడు అందరి పిల్లల్లాగా నడవాలని పిల్లాడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అవసరమైన శస్త్ర చికిత్స చేయాలని స్థానిక నాయకులను ఆదేశించారు. ఈమేరకు సీఎం సహాయనిధి నుంచి రూ.2.50లక్షలు మంజూరు చేయించారు. ఆపరేషన్ విషయవంతం కావడంతో బాలుడి తల్లిదండ్రులు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆలను కలిసి సాయాన్ని గుర్తుచేసి తమ ఇంటికి రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే బాలుడు నడవడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి, జీవతాంతం రుణపడం ఉంటామని చెప్పారు.



బాలుడితో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# విద్యా వాలంటీర్‌ను నియమించాలి..

**స్వేరో సర్కిల్‌రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్**

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త :** పాఠశాలల్లో విద్యా వాలంటీర్‌లను నియమించాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయని భర్తీచేయకపోవడంతో విద్యాభివృద్ధి కుంటు పడుతుందన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా చూసినప్పుడు ఉపాధ్యాయుల కొరత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్పత్తిని పాటిస్తూ, విద్యా సంవత్సరానికి సంబంధించి, విద్యా వాలంటీర్‌లను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లక్ష్మణ్ అన్నారు. ప్రభుత్వం మన ఊరు, మనబడి పేరుతో బడులు బాగు చేయిస్తున్నారు. బడి బాట పేరుతో విద్యార్థుల సంఖ్యను పెంచుతున్నారు. ఇది స్వాగతించాల్సిన విషయమే. దానితో పాటు బడులలో బోధించే ఉపాధ్యాయుల నియామకం కూడా ప్రధానమైన అంశమే. బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గ చూపుతున్నారని అన్నారు. ప్రభుత్వ బడులు బలోపేతం కావాలంటే నాణ్యమైన విద్య, విద్యార్థులకు అందాలంటే ఉపాధ్యాయుల కొరతను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని లక్ష్మణ్ అన్నారు. కావున ప్రభుత్వం చేపడుతున్న నూతన బోధన పద్దతులతో విద్యార్థులకు ప్రయోజనం చేకూరాలంటే, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే, బోధించే ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమౌతుంది. ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యా వాలంటీర్‌లను నియమించి, విద్యా సంవత్సరం విజయవంతంగా సాగడానికి కృషి చేయాలని లక్ష్మణ్ కోరారు. కార్యక్రమంలో వెంకట్రాములు, రాజు, తిమ్మరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

# జేపీఎన్‌సీఈలో డ్రోన్ టెక్నాలజీపై అవగాహన..

**- ఈనెల 19నుంచి 23వరకు శిబిరం - వెల్లడించిన కళాశాల చైర్మన్ రవికుమార్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 19 నుంచి 23వరకు డ్రోన్ టెక్నాలజీపై అవగాహన శిబిరం నిర్వహిస్తున్నట్లు జేపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ కేఎస్ రవికుమార్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో డ్రోన్ల వినియోగం పెరగనున్న నేపథ్యంలో తమ కళాశాలలో 100మంది విద్యార్థులకు కర్నూల్ ఐఐటీ సౌజన్యంతో డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా డ్రోన్లను తయారు చేసే యూనిట్‌ను నెలకొల్పడమే కాకుండా తయారు చేసిన డ్రోన్లతో జమిస్తాపూర్, బొక్కలోనిపల్లి, వేముల, చౌదర్పల్లి, ధర్మాపూర్ గ్రామాల్లోని రైతుల పొలాల్లో రసయనాలు వెదజల్లడానికి డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించనున్నట్లు వెల్లడించారు. ఈసమావేశంలో విశ్రాంత ఆచార్యులు జగపతిరావు, కళాశాల ప్రిన్సిపాల్ సుజీవన్ కుమార్, డైరెక్టర్ సందీప్‌కుమార్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

# బీసీ కుల వృత్తుల వారికి ఒక లక్ష రుణాన్ని ఇవ్వాలి...

**- ధరఖాస్తు తేదీని పొడిగించాలని బీజేపీ డిమాండ్...**

**కల్వకుర్తి, జూన్ 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల స్టంట్‌గా ఉపయోగించకుండా ఆర్థికంగా వెనుబడి ధరఖాస్తు చేసుకున్న బీసీ కులాలందరికి ప్రకటించిన రూ.1లక్ష సహాయం అందించాలని, ధరఖాస్తు తేదీని పొడిగించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధరఖాస్తు దారులతో కలిసి బీజేపీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు మొగిలి దుర్గప్రసాద్, పట్టణ అధ్యక్షులు బొడ నర్సింహ్మాలు మాట్లాడుతూ బీసీ కుల వృత్తులతో పాటు విద్య సంవత్సరం ప్రారంభమైనందున అనేక మంది విద్యార్థులు వివిధ సర్టిఫికెట్ల కోసం మీ సేవ, తహసీల్దార్ కార్యాలయాల చుట్టు రోజు రోజులు తిరుగుతుంటే అధికారులు సర్వర్లు పనిచేయడం లేదని, ప్రజలను, విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఒక లక్ష కోసం ధరఖాస్తు చేసుకున్న బీసీ కుల వృత్తుల వారందరికి రూ.1లక్ష ఇవ్వాలని, ధరఖాస్తు గడువును మరిన్ని రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు శివ, నవీన్ తదితరులు ఉన్నారు.



తహసీల్దార్ కార్యాలయం
ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

# చేగువీరా ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం:ప్రజాసంఘాల పిలుపు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త :** సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో బుధవరం చేగువీరా 95వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ 39 సంవత్సరాల జీవిత కాలంలో ఆయన ప్రపంచ యాత్ర చేశారని, ప్రపంచ విముక్తి కోసం తన ప్రాణాలనే తృణప్రాయంగా అర్పించారని, చేగువీరా కవి, విమర్శకుడు, విప్లవకారుడు, ఉపన్యాసకుడు, పెద్దవి విప్లవకారుడని ఆయనను కొనియాడారు. అమెరికా సైన్యాలు ఆయనను చంపారని ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత తిరోగమన విధానాలు బిజెపి చేపడుతుందని మూఢనమ్మకాలు అవిశ్వాసాలు సెంటిమెంట్ ముందుకు తీసుకొచ్చి మతోన్మాదాన్ని పెంచే విధానాలు చేపడుతుందని దీన్ని తుత్తునీయలు చేయాలని కోరారు. సిఐటియు అర్జెంటీనా దేశంలో 1928 జూన్ 14న జన్మించి ఆస్తమా వ్యాధితో బాధపడుతూ డాక్టర్ పట్టా పొంది లాటిన్ అమెరికా దేశాల్లో విప్లవాన్ని విజయవంతం చేసి, మోటార్ సైకిల్‌పై వేల కిలోమీటర్లు ప్రపంచంలో తిరిగి అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విప్లవ పోరాటాలు నిర్మించాడని, క్యూబా వియత్నాం, కొరియా తదితర దేశాల్లో విప్లవాన్ని విజయవంతం చేసి ప్రపంచం మొత్తం సామ్రాజ్యవాదం నుండి పెట్టుబడిదారితనం నుండి విముక్తి కావాలని పోరాడిన విప్లవకారుడన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా చేగువేరా యువతీ యువకులకు ఐకాన్ అని ఆయన త్యాగాలను జీవితాన్ని అధ్యయనం చేయాలని కోరారు. ఇందులో సిఐటియు నాయకులు తిరుమలయ్య, ఎర్ర నరసింహులు, విశ్వనాథం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భారత్, మొగిలి, మణికంఠ, ఈశ్వర్, నందు, సత్యం, భాస్కర్ పాల్గొన్నారు.



చేగువీరాకు నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

# ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీచేసిన వ్యవసాయాధికారులు

**దేవరకద్ర, జూన్ 14 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం వ్యవసాయాధికారులు ఫర్టిలైజర్ దుకాణాలను అకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలను నిర్ధేశించిన ధరలకే విక్రయించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి, ఏడిఓ, వ్యవసాయాధికారి రాజేందర్‌అగర్వాల్ పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో ముగ్గుల పోటీలు..



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో సీవోలు, ఆర్పీలు, కౌన్సిలర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈమేరకు ప్రతిభ కనబర్చి ఆకట్టుకున్న ముగ్గులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఈనెల 16న మహబూబ్‌నగర్‌లో నిర్వహించే పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేతులమీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేశ్, కమిషనర్ ప్రదీప్‌కుమార్ పర్యవేక్షించారు.

## నీట్ పరీక్షల్లో దేవరకద్ర విధ్యార్థిని ప్రతిభ



**దేవరకద్ర, జూన్ 14 ప్రభాతవార్త:** దేవరకద్రకు చెందిన ఓ విద్యార్థిని నీట్ పరీక్షల్లో ప్రతిభ కనబరచింది. స్థానిక గుద్దేటి చంద్రయ్య మనుమరాలు భార్గవి ఆల్ ఇండియా నీట్ పరీక్షల్లో 566 మార్కులు సాధించింది. దీంతో ఆమెను పలువురు అభినందించారు.

# హెల్మెట్ ప్రాముఖ్యత,2కె రన్ కార్యక్రమం..

**గద్వాల ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పదో బెటాలియన్ లో కమాండెంట్ బి.రామ్ ప్రకాష్ ఆధ్వర్యంలో హెల్మెట్ ప్రాముఖ్యత 2కె రన్ (తెలంగాణ రన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించి సురక్షత ప్రయాణం చేయాలని విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి వారికి అవగాహన కలిగించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఆరోగ్యకరమైన జీవనం కొరకు ప్రతిరోజు ఉదయాన్నే వ్యాయామం, రన్నింగ్ లాంటివి చేయాలని కమాండెంట్ సూచించారు. కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ అనిల్‌కుమార్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ రాజారావు, ఇటిక్యాల సబ్ ఇన్స్‌పెక్టర్ గోకారి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాకు ఒక మెడికల్ కళాశాల దేశంలోనే ఎక్కడా లేదు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వారికి ఎమ్మెల్యే సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్‌యాదయ్య, డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవిందర్, సంగీత నాటక అకాడమి మాజీ ఛైర్మన్ బాద్మి శివకుమార్, జడ్పీ సీఈఓ జ్యోతి, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, సింగిల్‌విండో ఛైర్మన్ సుదర్శన్‌గౌడ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు జంగయ్య, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ దానిష్, కౌన్సిలర్లు కోట్లప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్‌గౌడ్, నందకిశోర్‌గౌడ్, లత, బండ్లజ్యోతి, ముడాడైరెక్టర్లు శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్, ప్రీతం, ఎంపిపి సుదర్శన్, నాయకులు నాగిరెడ్డి, పిట్టలమురళి, కాట్రవల్లి లక్ష్మణ్, శంకర్ నాయక్, హఫీజ్, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి దినోత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఇప్పుడు ఎలా అరికట్టగలిగామో, అదేవిధంగా గ్రామీణ జీవన ప్రమాణాలు ఎలా పెరిగాయో తెలియజేయాలని, ఇందుకు సంబంధించి నాడు, నేడు చిత్రాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని, ఆ విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. అంతేకాక గ్రామంలో ర్యాలీ నిర్వహించాలని మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులు, సబ్‌సెంటర్లు, పాఠశాలల అభివృద్ధి వాటన్నింటి గురించి తెలియజేయాలని కోరారు. స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ జ్యోతి, పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహణపై సూచనలను తెలియజేశారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాస్థాయి అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎపిఓలు, డిఆర్‌డిఓ సిబ్బంది, గ్రామస్థాయి పంచాయతీ కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, జూన్14ప్రభాతవార్త:** మండల పరిధిలోని మైసమ్మ పల్గుతాండకు చెందిన బిక్కునాయక్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని సింగిల్‌విండో డైరెక్టర్ మొక్తాల శేఖర్ ముదిరాజ్ పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయం అందించి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో తాండ వాసులు, నాయకులు తదితరులు ఉన్నారు.



# చదువు ఒక్కటే ఆయుధం

- ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి



ఎస్ఎఫ్ఐ డోర్ స్టిక్కర్స్ విడుదల చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**వీపనగండ్ల, జూన్14, ప్రభాతవార్త:** భారత విద్యార్థి ఫెడరేషన్ వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన విద్యా సంవత్సరంలో అడుగు పెడుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలికారు. అదే విధంగా ఎస ఎఫ్ఐ డోర్ స్టిక్కర్లను వీపనగండ్ల కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాటా ్లడుతూ.. ఈ నూతన విద్యా సంవత్సరం కొత్త ఉత్తేజంతో విద్యార్థులు విద్య ను అభ్యసించడానికి హాజరవుతున్నారని మొదటి సంవత్సరం విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా ఏకా గ్రతతో చదవాలని వారన్నారు. ఈ ప్రపంచాన్ని మార్చాంటే శక్తివంతమైన ఆయుధం ఒక్కటేనని ప్రిన్సిపాల్ రాంరెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి ఆది మాట్లాడుతూ...నూరు పూలు వికసించేలా, వెయ్యి ఆలోచనలు సంఘర్షించాలని కోరారు. నూతన విద్యా సంవత్సరం సమస్యలతో స్వాగతం పలుకుతూ ప్రారంభమైందని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని , ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధ దనాలకు , నూతన జాతీయ విద్యావిధానానికి వ్యతిరేకంగా నూతన ఉత్తే జంతో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది పిలుపునిచ్చారు. పాఠ్య పుస్తకాలను చరిత్రను భ్రష్టు పట్టించేటట్టుగా, కేంద్ర ప్రభుత్వం మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తుందని ఆ దిశగా, సిలబస్ తయారు చేస్తుందనిఅందుకే సైన్స్ సబ్జెక్టులో డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్యాంశంగా లేకుండా చేశారని వారన్నారు. అయినా కొన్ని రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా డార్విన్ పరిణామ సిద్ధాంతం పాఠ్యాంశాన్ని యధా విధిగా కొనసాగించడం అభినందనీయమని వారన్నారు. ఈ ఎస్ఎఫ్ఐ డోర్ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు కుమార్, శివ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త:** భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్‌కు మక్తల్ పెద్ద చెరువులో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై బుధవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్ మాట్లాడుతూ మక్తల్ పెద్ద చెరువు సర్వే నం. 410, 412, 414, 416, 417లో కొందరు అక్రమార్కులు దాదాపు 300ల టిప్ప ర్లతో రోజు వేలాది ట్రిప్పుల మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈనెల 2వ తేదీన కొందరు కేవలం 100 ట్రిప్పులకే మక్తల్ తహసిల్దార్ ద్వారా అనుమతి తీసుకున్నారు. కాని చెరువులో నుండి రోజు వేల ట్రిప్పులు అక్రమంగా తరలి స్తున్నారు. ఈవిధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఇంతవరకూ ఎంత మేర ఒండ్రు మట్టిని అక్రమంగా తరలించారో విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో చాలా చెరువులలో కూడా ఇలాగే అక్ర మంగా మట్టిని తరలిస్తున్నారని వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని అక్రమ మైనింగ్‌ను నియంత్రించకపోతే భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి ఉట్కూర్ మండల అధ్యక్షుడు రమేష్, బిజెవైఎం నారాయణపేట టౌన్ అధ్యక్షులు ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనానికి భూమిపూజ



**చిన్నచింతకుంట, జూన్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ భవన నిర్మాణానికి బుధవారం నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘంనాయకులు భూమిపూజ చేశారు. గత నెలలో స్థానిక ఎమ్మె ల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నాయి బ్రాహ్మణ కమ్యూనిటి భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీని నాయి బ్రాహ్మణులకు అందజేశారు. ఈ నాయి బ్రాహ్మణ కమ్యూనిటి భవన నిర్మాణానికి మండల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు భూమిపూజ చేసి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మంగలి మనోహర్, నాయకులు మంగలి సత్యన్న, మంగలి అశోక్, మంగలి మధు తదితరులు పాల్గొన్నారు.

## కందూరు రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి కేజీ వెండి విరాళం



**అడ్డాకుల, జూన్14, ప్రభాతవార్త:** అడ్డా కుల మండలం గ్రామ శివారులో దక్షిణ కాశీగా పేరు గాంచిన కందూరు రామలిం గేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తు లకు కిరీటములు, కంఠాభరణము చేయుటకు 1 కేజీ వెండిని రాయచూర్ వాస్తవ్యులు సత్యారాం వేదాంస్ కృష్ణనా పేరు మీద తండ్రి వినయ కృష్ణ తండ్రి సత్యారాం రమేష్ స్వామి వారికి సమర్పించడం జరిగింది. ఈ కార్య క్రమానికి పాలకమండలి సభ్యులు నక్క రమేష్, ఆలయ అకౌంటింగ్ అనంత శర్మ ఆలయ సిబ్బంది వీరికి వీరి కుటుంబ సభ్యులకు స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా కలుగుతాయని హృదయపూర్వకంగా దేవాలయ చైర్మన్ రమేష్ గౌడ్, పాలకమండలి సభ్యులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**అచ్చంపేట, జూన్ 14 ప్రభాతవార్త:** అచ్చంపేట మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్య పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉండి వారి పిల్లల చదువుకుఖర్చులు భరిస్తానని, టీడీపీపార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుం దన్నారు. కార్యక్రమంలో మహేష్, ప్రవీణ్, ఎట్టయ్య, విజయ్, అశోక్ తదితరులు ఉన్నారు.

# జిల్లా నూతన మత్స్య పారిశ్రామిక సంఘం ఏర్పాటు

**- నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను అభినందించిన మంత్రి నిరంజన్‌రెడ్డి**



**వనపర్తి టౌన్, జూన్14, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో నాగవరం తండా రైతు వేదికలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ఎ రెహమాన్ సమ క్షంలో బుధవారం జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అడాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అడక్ కమిటీ చీఫ్ ప్రమోటర్‌గా పుట్ట బాలరాజును ఆత్మకూరు మండలం, అనమోని కృష్ణయ్య ఘణపురం మం డలం చెంది శేఖర్ పానుగల్ మండలం బొల్లెద్దుల బాలరాజు, గోపాల్‌పేట మండలం, ఉందేకోటి నాగేంద్రం పెద్దమందడి మండలం, బొలెమోని కృష్ణయ్య వనపర్తి మండలం, చొప్పరి బీచుపల్లి పెబ్బేరు మండలం, సింగ నమోనిమనోహర్ శ్రీరంగాపురం మండలం, తెప్ప కాశన్న రేవల్లి మండ లం, సందరంగస్వామి కొత్తకోట మండలం, మేకల సురేంద్రబాబు వీపన గండ్ల మండలం గార్లను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా మత్స్య సంఘం అడాక్ కమిటీ వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల చీఫ్ ప్రమోటర్లను వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ కాగితాల లక్ష్మి నారాయణ, జిల్లా ముదిరాజ్ సంఘం యువజన నాయకులు వాకిటి నారాయణ, వివిధ గ్రామాల మత్స్య సంఘం అధ్యక్షులు, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ, బొడ్రాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**శ్రీరంగాపురం, జూన్14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగరాల మూడవ సెంటర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్థంభం ప్రతిష్ఠాపన, కలశ ప్రతిష్ట, గ్రామంలో బొడ్రాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి, సతీమణి సింగిరెడ్డి వాసంతి హాజరై ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం మంత్రి నిరంజన్‌రెడ్డి దంపతులకు పూజారులు, గ్రామస్తులు శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించి ఆశీ ర్వచనం అందించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లా డుతూ... నాగరాల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్టాపనకు రావ డం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆ దేవుడి కృప కటాక్షాలు అందరిపైన ఉండాలని కోరుకున్నారు. ఎల్లవేళలా అష్టైశ్వర్యాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామిని కోరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిర్మల రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ మహేశ్వ ర్‌రెడ్డి, గ్రామ, మండల బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దంపతులు



మంత్రి దంపతులకు నూతన దుస్తులు అందిస్తున్న ఎంపీపీ గాయత్రి పృధ్వీరాజ్

**శ్రీరంగాపురం, జూన్14, ప్రభాతవార్త:** మం డల కేంద్రంలో ఎంపీపీ గాయత్రి పృధ్వీరాజ్ సోదరుడు ధనుంజయ రాజు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి వారి సతీమణి సింగిరెడ్డి వాసంతి హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొని గృహ నిర్మాణాన్ని పరిశీలించి గృహ నిర్మాణం చాలా అద్భుతంగా ఉందని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ధనుంజయ రాజును, ఎంపీపీ దంపతులను వారి కుటుంబ సభ్యు లను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, సింగిట్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, కో ఆప్షన్ ఆరిఫ్, ఉప సర్పంచ్ చీర్ల శివసాగర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, వార్డు మెంబర్ బొల్లెద్దుల ఆంజనేయులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కేశపాగ శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు వహీద్దీన్, జలీల్, తెలుగు కృష్ణ య్య, అల్టెక్ ఆంజనేయులు, మంగలి శ్రీనివాసులు, మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ - 4 పరీక్షకు ఏర్పాట్లు చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్**



పరీక్ష సెంటర్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త:** జులై 1వ తేదీన గ్రూప్ 4 పరీక్షను నిర్వహించేందుకు జిల్లా కేంద్రాల ఏర్పాటుకై సన్నాహాలు మొద లు పెట్టాలని కేంద్రాల తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మొత్తం 25 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతాయ న్నారు. ఉదయం 10 గం.లనుండి 12.30 గం.ల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు పేపర్ 2 పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను కేంద్రాలకై పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ స్కూల్‌లో విద్యార్థులతో మమేకమై వేసవి సెలవుల్లో ఏం చేశారని అడగగా కొందరు విద్యార్థులు వేసవి వినోదం క్లాసెస్‌కు వెళ్లామని చెప్పడంతో వేసవి వినోద తరగతులలో ఏం నేర్చుకున్నారని అడిగారు. అనంతరం విద్యార్థులకు కూడిక, భాగాహారాలు చేయాలని డిజిటల్ బోర్డుపై వేసి వాటికి సమాధానాలు వ్రాయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట డిటి నారాయణ, ఆయా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఉన్నారు.

# పోటీలలో గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలి

**క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్**



క్రికెట్ జట్టును పరిచయం చేసుకుంటున్న మాజీ జడ్పీ చైర్మన్

**ఇటిక్యాల, జూన్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామంలో బుధవారం ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ బండారు భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యువతకు క్రీడల్లో ఆసక్తిని పెంచే దుకుగాను గ్రామాలలోని క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందని అదే విధంగా క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని పోటీలలో యువత గెలు పోటములు సమానంగా స్వీకరించాలని సూచించారు. అంతకు ముందు నాయకులు బౌలింగ్, బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగామాజీ జడ్పీ ఛైర్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సింగి ల్‌విండో ఛైర్మన్ రంగారెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రాందేవ్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన సమాజ నిర్మాణం కోసం కృషి

**-ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



మాట్లాడుతున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, జూన్14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజా న్ని తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తు న్నారని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొ న్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం అచ్చంపేట పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్య కర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రంలో వైద్య రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపేందుకు కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించి వైద్యాధికారులను అందుబాటులో ఉంచి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్ల, ఏఎన్ఎంల సమస్యలనుప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అవినీతికి తావు లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రజా ప్రతినిధు లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**అచ్చంపేట, జూన్14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్న లిస్టులకు పక్కా ఇండ్లను నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ నేటికి నేరవే ర్చడంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రశ్నించారు. బుధ వారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరానికి డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, బీజేపీ నేత సతీష్‌మాదిగలు హాజరై సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఉద్య మ సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ విధంగా తెలంగాణలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి అండగా నిలువాల్సిన సీఎం... నేడు జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు కావస్తున్న కేసీఆర్ ఇచ్చిన హామీలు నేరవే ర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమ యం ఆసన్నం కావడంతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఇండ్ల స్థలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కులను స్వేచ్ఛగా అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు అందించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గౌరిశంకర్, మాజీ ఎంపీపీ రామనాథం, సీనియర్ నాయకులు మాధవరెడ్డి, మల్లేష్, మల్లికార్జున్, మహబూబ్‌అలీ, హరి నారాయణగౌడ్, రాజగోపాల్, మహిళా నాయకురాలు సుశీల, యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ తదితరులు ఉన్నారు.

## పంచాంగకర్త మనోహర్‌శర్మను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రావుల



పంచాంగ కర్త మనోహర్‌శర్మ ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి

**వనపర్తి టౌన్, జూన్14, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో తెలుగు దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వనపర్తి పంచాంగ కర్త మనోహర్ శర్మను ఘనంగా సన్మానించారు. తెలుగు సంవత్సరాది ఉగాది సంద ర్భంగా పంచాంగం రచించిన మనోహర్‌శర్మ సిద్ధాంతిని స్వగృహంలో సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవ త్సరం పంచాంగాలు రచించి ముద్రించి ప్రజలందరికీ ఉచితంగా అంద జేస్తు మన సంస్కృతి, సంప్రదాయాలను విస్తరిస్తున్న శర్మకు శుభాకాం క్షలు తెలిపారు. కానాయపల్లి మాజీ ఉప సర్పంచ్ గిరి అన్న మనవరాలి వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వనపర్తి మైనార్టీ నాయకులు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.రాములు, అచ్యుతరామారావు , వనపర్తి పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, అచ్చంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జీ డాక్టర్ మోపతయ్య, తెలుగు యువత రాష్ట్ర నాయకులు సయ్యద్ జమీల్, తెలుగుదేశం పార్టీరాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి నంది మల్ల శారద, కానాయపల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్, ఎన్టీఆర్‌ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టీడీపీ గౌస్, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖాదర్, మహమ్మద్ వహీద్, సయ్యద్, మధుకర్, ఆటో యూనియన్ నాయకులు కొత్త గొల్ల శంకర్ యాదవ్, కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ, జూన్14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్ కొండలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం నారాయణపేట ఎమ్మె ల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అన్ని రంగాలలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందడం జరిగింద న్నారు. ప్రతి గడపకు ప్రభుత్వ ఫలాలు చేరాయన్నారు. కార్యక్రమంలో నారాయణపేట బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయర్త, ఎమ్మెల్యే సోదరుడు ఎస్.రవిందర్‌రెడ్డి, ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయ భాస్కర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.కృష్ణ, మండల సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆంజనేయులు యాదవ్, మండల ఇంఛార్జి తహసిల్దార్ కె.మురళీధర్, ఆర్ఐలు బురాన్, గౌరీశంకర్, విఆర్ఎలు పాల్గొన్నారు.

## ఏదుట్లలో రెండు కుటుంబాల సభ్యులకు ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న టీఎంఆర్ యువసేన నాయకులు

**వనపర్తి ప్రతినిధి, జూన్14, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం గోపా ల్‌పేట మండలం ఏదుట్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన రెండు కుటుంబాల సభ్యులకు వనపర్తి నియోజకవర్గ నాయకులు ఎంపీపీ తూడి మేఘారెడ్డి రూ.10వేలుఆర్థిక సాయాన్ని అందించారు. గోపాల్‌పేట ఉమ్మడి మండలాలకు చెందిన కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడు బుద్దుల జయపాల్‌రెడ్డి, దేవని విష్ణువర్ధన్‌రెడ్డి మేఘారెడ్డితో మాట్లాడి ఏదుట్ల గ్రామానికి చెందిన తట్టు ఎల్లయ్య అనే యువకుడు మృతి చెందిన విష యాన్ని, కంతుల చెన్నయ్య అనే మరో వృద్దుడు మృతి చెందడంతో వారు మేఘారెడ్డి దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించిన ఆయన మృ తుల కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసి ఒక్కో కుటుంబానికి రూ.5వేలు పంపగా నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి మృతుల కుటుంబాల సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గునగంటి ఆంజనేయులు, పావనాతి యాదగిరి, కురుమూర్తి, వెంకటయ్య, జుట్టు నిరంజన్, కంతుల కురుమయ్య, కారుపాముల చిన్నయ్య ఉన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వనపర్తి టౌన్, జూన్14, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని రోడ్డు విస్త రణలో భాగంగా ప్రధాన రోడ్డుపై అడ్డంగా ఉన్నటువంటి లైన్ మార్చడం, స్థంభాలు పాతడం, 11 కేవీ లైన్ లాగడం పాత ఎల్‌టీ లైన్‌కు ఉన్న గృహ, వ్యాపార పరిశ్రమల వైర్లను కొత్తగా లాగిన వైర్లను కలపడం పను లు గురువారం అంబేద్కర్‌చౌరస్తా నుండిపాలిటెక్నిక్ కళాశాలవరకు చేపట్ట డం జరుగుతుందని, అందువల్ల కొత్తకోట రోడ్, బసవన్నగడ్డ, రాంనగర్ కాలనీ, ఆహాహోటల్, వల్లభ్‌నగర్, పాలిటెక్నిక్ రోడ్డు, ఆంధ్రబ్యాంకు, విద్యు టత్ సరఫరాలో గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని, కావునా ఆయా ఏరియాలోని గృహ, వ్యాపార, పరిశ్రమలకు సంబంధించిన వినియోగదారులు సహకరిం చాలని టీఎస్ఎస్‌పిడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్‌తులసి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉత్తమ ఆశ కార్యకర్తగా సలోని

**జిల్లా ఉపవైద్యాధికారి చేతుల మీదుగా అందుకున్న ప్రశంసాపత్రం**

**ఇటిక్యాల, జూన్14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోపాల్‌దిన్నె గ్రామా నికి చెందిన ఆశా కార్యకర్త సలోని ఉత్తమ ఆశ కార్యకర్తగా గుర్తించారు. బుధవారం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు, టిబి రోగులను గుర్తించి వారికి ప్రభుత్వం నుండి అందించే వైద్య సేవలను ఎప్పటికప్పుడు అందిస్తూ అవగాహన కల్పిస్తూ గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించేలా కృషి చేస్తుండగా సలోనిని ఉత్తమ ఆశ కార్యకర్తగా గుర్తించి ఆమెకు జిల్లా ఉపవైద్యాధికారి డా. సిద్ధప్ప, డా.ప్రసూణరాణి ప్రశంసాపత్రం, మెమెంటో అందజేసి అభినం దించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ షబ్బీర్, ఎన్‌సిడి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్యాంసుందర్, ఎంపిహెచ్ ఈఓశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్‌లు చంద్రనాగమ్మ, సుజాత, పుష్పలత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మన ప్రాంత ప్రజల, రైతుల ఆశయాలను నేరవేరుస్తా

**-సీఎం కేసీఆర్‌తో పలు ధపాలుగా చర్చించి**

**భూ నిర్వాసితులకు ఖాతాల్లోకి డబ్బులు జమ...**

**కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, జూన్14 (ప్రభాతవార్త):** మన ప్రాంత ప్రజల, రైతుల ఆశయాలను నేరవేరుస్తూ సేవలందిస్తానని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ కేఎల్ఐ, డీ 82 భూ నిర్వాసితుల నష్ట పరిహారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో పలుమార్లు కలిసి విన్నవించడం ద్వారానే మన ప్రాంత రైతులందరికి నష్ట పరిహారం అందిందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. కరోనాతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల కారణంగా భూ నష్ట పరిహారం రైతులకు ఆలస్యమైందని, రైతన్న సంక్షేమం, వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎళ్లవేళలా కృషి చేస్తుందని, కేఎల్ఐ,డీ -82 కాల్వ పనులు పూర్తి చేసి చివరి ఆయాకట్టు వరకు పనులు పూర్తి చేస్తామన్నారు. వెల్దండ మండలానికి 130 ఎకరాలకు గాను రూ.13కోట్లు బుధవారం విడుదలై రైతుల ఖాతాల్లో జమయ్యాయని, నష్ట పరిహారం కోసం సీఎంను అనేకమార్లు కలిసి నేరుగా విన్నవించుకోవడంతోనే నష్ట పరిహారం అందినట్లు ఆయన పేర్కొన్నారు. భూములు కోల్పోయిన రైతులు తహసీల్దార్ కార్యాలయంలో తమ వివరాలు అందిస్తే నష్ట పరిహారం అందుతుందన్నారు. మన ప్రాంత ప్రయోజనాల కోసం అనేక రకాలుగా కృషి చేస్తున్నానని, కొందరు ఓర్వలేకనే అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాదని ఏ రంగంలో కూడా చీమ కూడదూరదని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి సహకరించాలి కానీ, రాజకీయమంటే వ్యాపారం కాదని,మనస్ఫూర్తిగా సేవలందించడమే రాజకీయమని, గతంలో నాపై నక్సల్స్ దాడులు చేసిన భయపడేలేదని, నేడు మీ ఊకదంపుడు మాటలకు భయపడుతాన అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో పంట చేను లూటీ పోతే పశువులు ఎగబడినట్లు, కొంతమంది నాయకుల ప్రవర్తన ఉందని, ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. విలేకరుల సమావేశంలో అర్జున్‌రావు, అనంతరెడ్డి, జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, క్యాసరపు వెంకటయ్య, ఆనంద్‌రెడ్డి, కాదూరాం, జంగయ్య, నాగయ్య, నర్సింహ్మ, దేవేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్

- **ఇండియన్ బిర్యానీ... చైనీస్ వంటకాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న అక్షయ రెస్టారెంట్**
- **బారులు తీరిన బిర్యాని ప్రియులు**





అక్షయ రెస్టారెంట్ ఓపెనింగ్ చేయడంతో నెలకొన్న సందడి

**వనపర్తి ప్రతినిధి, జూన్14, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్‌ఓపెనింగ్ అయింది. గత కొన్ని సంవత్సరాలుగా హోటల్ రెస్టారెంట్ రంగంలో తన కంటూ ఒక ప్రత్యేకతను చాటుతూ వస్తున్న అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాని వాసుదేవ్ కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రెస్టారెంట్ ప్రారంభం సందర్భంగా 100 రూపాయలకే ఫుల్ చికెన్ బిర్యాని ఆఫర్ ప్రకటించడంతో బిర్యానీ ప్రియులు వందలాదిగా తరలివచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా రుచికి, శుచికి కేరాఫ్‌గా ఉన్న అక్షయ రెస్టారెంట్ ఓపెనింగ్‌తో అంబేద్కర్ చౌరస్తాలో సందడి నెలకొంది. గతంలో అక్షయ రెస్టారెంట్ వనపర్తిజిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన ఉండగా... అక్కడి నుండి అంబేద్కర్ చౌరస్తాకు మార్చడం జరిగిందని హోటల్ ప్రొపరేటర్ వాసుదేవ్ తెలిపారు.



## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త:** పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భూత్పూర్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కెంద్యాల పద్మనరేందర్,భూత్పూర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సరితామాధవరెడ్డికి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంతా రాఘవేందర్‌రాజు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జీఎంఆర్ నూతనంగా నియమింపబడ్డవారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## ఎర్రసత్యం కాలనీలో హైటెన్షన్ వైర్లు తొలగించండి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ లోని ఎర్రసత్యం కాలనీలో గత 30 ఏండ్లుగా ఉంటున్నామని, ఇండ్ల మీద నుంచే హైటెన్షన్ వైర్లు వెళ్తున్న కారణంగా ఇంటిపైకి వెళ్లడానికి వీలు లేకుండా పోయిందని సమస్య పరిష్కరించాలనొ జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ మహెమూద్ షేక్‌కు వినతి పత్రం అందజేశారు. గాలి వచ్చినప్పుడు వైర్లు ఊగుతున్నాయని,ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననిభయంతో నివసిస్తు న్నట్లు వినతిలో పేర్కొన్నారు. వీలైనంత త్వరంగా హైటెన్షన్ వైర్లు తొలగించే చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం విద్యుత్ శాఖ ఏఈడీకి కూడా వినతి పత్రాన్ని అందజేశారు.వినతిఅందజేసిన వారిలో సలీమ్,అబ్దుల్ అజీం, ఎంఏ సత్తార్,నర్సింహులు,ఈటె శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్,సాబేరా, అవైజ్ ఉన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో శ్రీకాంత్ భీమా

**అచ్చంపేట, జూన్14 ప్రభాతవార్త:** అచ్చంపేట మండలం లింగోటం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్టించిన ధ్వజస్తంభ, శివాలయంలో ప్రతిష్టించిన శివలింగం ప్రతిష్టాపన కార్యక్రమంలో అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ నేత శ్రీకాంత్ భీమా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు శ్రీకాంత్ భీమాను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్, మనోహర్, శ్రీకాంత్, బోగరాజు, శ్రీను, రేణయ్య, లింగం, సాయి, ఆంజనేయులు, తిరుపతయ్య ఉన్నారు.

## సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**వెల్దండ, జూన్14 ప్రభాతవార్త:** కేఎల్ఐ, డీ-82 కాల్వల భూ నష్ట పరిహారం రైతుల ఖాతాల్లో బుధవారం జమ కావడంతో హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. గత 5 సంవత్సరాల క్రితం కాల్వ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయి నానా ఇబ్బందులు పడ్డామని, నష్ట పరిహారం అందించాలని పలు దఫాలుగా ఎమ్మెల్సీ కోరడంతో సీఎం కేసీఆర్‌తో చర్చించి నష్ట పరిహారం అందించారన్నారు. కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, అల్వాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదయ్య, బాలస్వామి, దేవేందర్, బొక్కల శ్రీను, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో బుధవారం ఉదయం నిర్వహించిన మ్యాథ్స్-1ఏ, బాటనీ, పొలిటికల్ సైన్స్-1 పరీక్షలకు మొత్తం 3763 మంది విద్యార్థులకు గానూ 3530 మంది విద్యార్థులు హాజరకాగా 233 మంది గైర్హాజరయ్యారు. ఎవరు కూడా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడలేదని నిర్వాహకులు తెలిపారు. పరీక్షకు సెట్ ఖసీ' పేపర్ కేటాయించినట్లు తెలిపారు. మధ్యాహ్నం మ్యాథ్స్ 2ఏ, బాటనీ 2, పొలిటికల్ -2 పరీక్షలకు సెట్ ఖఏ' పేపర్ కేటాయించగా 1587 మంది హాజరుకావాల్సి ఉండగా 1501 మంది విద్యార్థులు హాజరుకాగా, 86 మంది గైర్హాజరైనట్లు ఇంటర్‌మీడియట్‌విద్యాధికారివెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం నిర్వహించే పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## జీవో నెంబర్ 19 తక్షణమే రద్దు చేయాలి

**కొత్తకోట, జూన్14, ప్రభాతవార్త:**కొత్తకోట తెలంగాణ ప్రజలకు అండగా ఉంటానని బీఆర్ఎస్ ప్రభుత్వం ఐసిడిఎస్ ప్రాజెక్టును నిర్వీర్యం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రశ్నించకుండా కేంద్రానికి వత్తాసు పలుకుతుందని నీతి అయోగ్ మీటింగ్‌కు స్వయంగా ముఖ్యమంత్రి హాజరై ఐసిడిఎస్‌లో మార్పులను ఆమోదించి సంతకం చేశారని జీవో నంబర్ 19 విడుదల చేసిందని సీఐటీయు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు. బుధవారం కొతనతకోట మండల కేంద్రంలో సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్వాడీలు జీపు జాత కార్యక్రమాన్ని సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగదు బదిలీ పోస్టాఫీసుల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు సరఫరా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం ద్వారా అంగన్వాడీ కేంద్రాల మూసివేతకు మార్గం ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రి ప్రసన్న, దీనా తస్లీం, కళావతి, సువర్ణ, మమత, పార్వతి, భాగ్యమ్మ, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం మీ ఎమ్మెల్యే కార్యక్రమం..

**చిన్నంబావి, జూన్14, ప్రభాతవార్త:** చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూరు గ్రామంలో రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం ముగించుకుని ఉదయాన్నే మీ కోసం మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రజల వద్దకు ప్రభుత్వ పాలనను అందించడం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కారం చేయడం కోసమే గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమ లక్ష్యమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు.ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే బీరం తెలంగాణ రాష్ట్రం రైతుల సంక్షేమం కోసం ఆలోచించే కేసీఆర్ ఆలోచనలతో వచ్చిన రైతు భీమా పథకం ద్వారా ఈ గ్రామంలో 14 మంది రైతులు ప్రమాదంలో మరణించగా వారికి 70 లక్షల రైతు భీమా డబ్బులను అందజేశామన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడిన 58 మంది బాధితులకు 25 లక్షల 65వేల 300 రూపా యలను సీఎంఆర్ఎఫ్ పథకం నుండి అందజేశామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లిళ్ల విషయంలో పేదకుటుంబాలుఎలాంటి ఇబ్బందులు పడకూడదని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా 125 మంది లబ్ధి దారులకు 1 కోటి 25 లక్షల 14వేల 500 రూపాయలు మంజూరు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీరం,పాటు జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణ చిన్నారెడ్డి, ఎంపీటీసీ తగరం లక్ష్మి కురుమయ్య,సర్పంచ్ నంది కౌసల్య రాజేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్, పెద్దమారూర్ సర్పంచ్ గోవింద్ శ్రీధర్‌రెడ్డి లక్ష్మిపల్లి శ్రీధర్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, డేగ శేఖర్ యాదవ్, ఉగ్ర నరసింహ,బ్రహ్మం,రాజు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదం

- **కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**



బీరప్ప దేవాలయానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, జూన్ 14 ప్రభాతవార్త:** దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహద పడుతాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మండల వ్యవసాయాధికారి కార్యాలయం ప్రక్కన కుర్మ కులస్థుల ఆరాధ్యదైవమైన బీరప్ప దేవాలయ నిర్మాణానికి బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్యలతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాభివృద్ధికి కులస్థులందరు ఐక్యంగా ఉండి నిర్మాణ పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అనుసరించి కుటుంబంలో, సమాజంలో సుఖసంతోషాలు విరజిల్లుతాయని, అధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరు దైవ్య చింతన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నెంట తంబాలు, జంగయ్య, వెంకటయ్య, రామకృష్ణ, సూద కృష్ణ, కుమార్, రాములుతో పాటు తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జూన్14, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, పోలీసు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో నూతన ఓటర్ల నమోదు వేగవంతం చేయాలన్నారు. డూప్లికేట్ ఓటర్లను తొలగించే ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించి తొలగించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ట్రాన్స్‌జెండర్‌ల ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించాలని,ఓటర్ల జాబితా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎక్కడైనా రిటర్నింట్ అధికారుల ఏర్పాటు, పోలీస్ సిబ్బంది ద్వారా తనిఖీలు చేపట్టాలని, సీసీ కెమెరాల ఏర్పాటు, పనితీరును పర్యవేక్షించాలని ఆయన అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల పవార్, ఆర్డీఈవో పద్మావతి, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్‌రమేష్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవోరాజేందర్‌గౌడ్ హాజరయ్యారు.

## మహిళా ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసింది

**ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు : గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



**గద్వాల ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త:** మహిళల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కార్యక్రమాలు చేపట్టారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కెవెస్ ఫంక్షన్ హాలులో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్యారోగ్య దినోత్సవాన్ని జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాలో ఆరోగ్యానికి పెద్దపీట వేసిందని, గతంలో జిల్లా ప్రజలు వైద్యం కోసం కర్నూల్, రాయచూరు వెళ్లేవారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలందించేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిందని, జిల్లాలో రేడియాలజీ ల్యాబ్, సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటు చేశారని, 55 సబ్ సెంటర్లు ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని, మూడు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి ఆశలు, ఎఎన్ఎంలు సబ్ సెంటర్లలో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని అన్నారు. పిహెచ్‌సిలకు ప్రజలు వచ్చేలా చూడాలని, మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. పిహెచ్‌సిలకు అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటు చేసుకోవాలని, మంచి సేవలు అందించాలని కోరారు. దీంతోపాటు మహిళా ఆరోగ్యానికి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి మంచి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీ పోషకాహారం కోసం వారి రక్తహీనత తొలగించడానికి న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్నట్లు తెలిపారు. రెండు వేల రూపాయల వరకు ఉన్న పోషకాహారాలు కలిగిన కిట్‌ను గర్భిణీ స్త్రీలకు అందిస్తున్నామని,గర్భిణీ స్త్రీలందరు కూడా ఈ న్యూట్రిషన్ వాడే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని కెసిఆర్ కిట్ అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఇవన్ని కూడా తినేవిధంగా ఆశాలు ఇంటింటికి కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. దీంతో పాటు బిడ్డ పుట్టిన తర్వాత సంరక్షణ కొరకు కిట్టు ఇవ్వడంతో పాటు అమౌంట్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి మంగళవారం కూడా మహిళలకు ఓపిలు నిర్వహించడం జరుగుతుందని మహిళలకు ఉన్న స్పెషల్ సమస్యల మీద ఓపి అండ్ స్క్రీనింగ్ చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మహిళల చెకప్ కొరకు సబ్‌సెంటర్లలో 19మంది వైద్య సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేశారు. అంతకు ముందు ఆరోగ్య మహిళా పోస్టర్‌ను విడుదల చేశారు. అదేవిధంగా ఎన్‌సిడి మందులకిట్‌ను పంపిణీ చేశారు. న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఉత్తమవైద్యులకు, నర్సులకు,ఆశా కార్యకర్తలకు యూనిఫాం, మెమెంటో, సర్టిఫికెట్‌లతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శశికళ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి ముసాయిదాబేగం, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, భాస్కర్, డా. కిశోర్, డా. శ్యామ్, డా. హృషాలిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాల పరిశీలన వేగంగా నిర్వహించాలి

**- మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ**



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 14, ప్రభాతవార్త:**పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీ నరసింహ అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల నిర్వహించిన రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను ఎస్పీ నరసింహ బుధవారం పరిశీలించారు.టీఎస్ఎల్‌పీఆర్‌బీ నియమ నిబంధనల మేరకు వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. జిల్లా పరిధిలోని 500 మంది అభ్యర్థులకుగానూ 420 మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారందరి ధ్రువపత్రాలు పరిశీలించినట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏవో రుక్మిణిబాయి, సాయుధ దళ డీఎస్పీ శ్రీనివాసులు, సూరింటిండెంట్‌యహోవాదాస్, ఐటీసెల్, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది

**కల్వకుర్తి, జూన్ 14 ప్రభాతవార్త:** రక్తదానం చేయడం వల్ల ప్రాణపాయ నుంచి మనుషులను కాపాడవచ్చునని డాక్టర్ శివరాం పేర్కొన్నారు. అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని ఆయన తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య శాఖ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిని మామిడి తోరణాలతో శోభయామనంగా అలంకరించి ఆసుపత్రి ఆవరణలో రంగువళ్లులు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రమేష్‌చంద్ర, ప్రభుత్వాసుపత్రి వైద్యులు శివరాం ఘనంగా ప్రారంభించి మాట్లాడారు.అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని, ప్రమాదం జరిగినప్పుడు ప్రాణపాయ స్థితి నుంచి కాపాడటంలోరక్తం చాలా ఉపయోగపడుతుందన్నారు.రక్తదానం చేసిన యువకులకు అనంతరం సర్టిఫికెట్లను బహుకరించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. రెస్ క్రాస్ సొసైటీ సభ్యులు బావండ్ల మధు, తెలంగాణ జాగృతి సభ్యులు డి.గణేష్, ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**గద్వాల ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా, వనపర్తి జిల్లాల నుండి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ నూతన జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రారంభం కాగా జిల్లా ఎస్పీ సృజన, పోలీస్ అభ్యర్థుల ధృవ పత్రాల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యానికి గురి కాకుండా ధృవ పత్రాల పరిశీలన ప్రక్రియ వేగంగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టిఎస్ఎల్‌పిఆర్‌బి నియమ నిబంధనల ప్రకారమే ఈ ప్రక్రియ జరుగుతుందని ఈ సందర్భంగా వెల్లడించారు. రెండు జిల్లాల పరిధిలో మొత్తం500ల మంది అభ్యర్థులకు గాను 424 మంది అభ్యర్థులు హాజరు కాగా వారి ధృవపత్రాలను పరిశీలించారు. ఇందుకోసం 8 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ ధృవపత్రాల పరిశీలనలో భాగంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో దరఖాస్తు పారంలో తెలిపిన విధంగా అభ్యర్థులకు సంబంధించిన ఒరిజినల్ ధృవపత్రాలను అధికారులు పరిశీలిస్తారని అలాగే దరఖాస్తు చేసుకునే ఏదైనా తప్పులు నమోదైనట్లయితే వాటిని తిరిగి సరిదిద్దుకునేందుకుగాను తెలంగాణ పోలీస్ నియామకాల బోర్డు అభ్యర్థులకు అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలోఎఒసతీష్‌కుమార్,సాయుధ దళడీఎస్పీ ఇమ్మానియేల్, సూపరింటెండెంట్ నయీం,ఐటిసెల్ ఎస్సై రజితతోపాటు పరిపాలనవిభాగంఅధికారులు,సిబ్బందిపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

## వైద్య రంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి భాగం)

ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి మంత్రి ప్రశంసాపత్రాలను అంద జేశారు. అంతకుముందు వనపర్తి పట్టణంలోని జనరల్ ఆసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ కీమోథెరఫీ సెంటర్‌ను, వయోవృద్ధుల కొరకు ఎల్డర్లి క్లినిక్, ఎన్‌సీడీ క్లినిక్ ధూమపానం భారినపడిన చిన్నారులకు కౌన్సిలింగ్ ఇచ్చేం దుకు డీ అడిక్షన్ కేంద్రాన్ని, బ్లడ్ డొనేషన్ క్యాంపుల ను జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఆసు పత్రిలో ఉన్న రోగులకు 170 మందికి మంత్రి పండ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ సునందిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి శంకర్, డాక్టర్ రాజ్‌కుమార్ జిల్లా అధికారులు వైద్య శాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలోనే వైద్యరంగం పురోగతి..!

(మొదటిపేజీ తరువాయి భాగం)

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కొనియాడారు.మున్సిపల్ టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పద్యనాటక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కళాకారులను, కళలను ప్రోత్సహిస్తున్న వారిని మంత్రి సన్మానించారు. తాను సాంస్కృతిక శాఖ చేపట్టాక సురవరం ప్రతాపరెడ్డి జీవితచరిత్ర నాటకంగా వేయించి ఆయన గొప్పతనాన్ని ప్రజలకు తెలిసేలా చేశామన్నారు.అంతకముందు మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఒబ్లాయిపల్లిలో జరిగిన బొడ్రాయి , బోనాల పండుగకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రికి గ్రాస్తులు భారీ ఊరేగింపుతో స్వాగతం పలికారు.ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, కలెక్టర్ జి రవినాయక్, గ్రంథాలయాల సంస్థ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ ఛైర్మన్ కేసీ నర్సింహులు,వైస్ ఛైర్మన్ గణేశ్, ఎంపీపీ సుధాశ్రీ, జిల్లా వైద్యాధికారి డా.కృష్ణ,మెడికల్ కళాశాల డైరెక్టర్‌డా.రమేశ్,జనరల్ దవాఖాన సూపరింటిండెంట్ డా.రాంకిషన్,డిప్యూటీ సూపరింటెండెంట్ డా.జీవన్, వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్‌గౌడ్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డా.భాస్కర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌స్వరాజ్యలక్ష్మి, వైద్యాధికారులడా.శశికాంత్, రఫీక్, ప్రగతి, మోతీలాల్, స్వప్న, రాధా,జీజీహెచ్ సభ్యులు సత్యం యాదవ్, లక్ష్మీ, మల్లేష్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విత్తనాలను విక్రయిస్తే చర్యలు

**చిన్నచింతకుంట, జూన్ 14 ప్రభాతవార్త:** విత్తన దుకాణదారులు నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు విత్తనాలను నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు విత్తనాలను విక్రయించాలని అలా కాకుండా అధిక ధరలకు విక్రయిస్తే దుకాణదారులపై చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని బండర్‌పల్లి,లాల్‌కోట గ్రామాల్లోని విత్తనదుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తన దుకాణాల్లోని పత్తి విత్తన ప్యాకెట్లు, స్టాక్ రిజిస్టర్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధర లకు విత్తనాలు విక్రయిస్తే దుకాణదారుల విత్తన లైసెన్స్ రద్దు చేయడంతో పాటు చట్టరిత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వినియోగదారులకు విత్తన కొనుగోలుకు సంబంధించినరసీదులు ఇవ్వాలని ఆయన సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఆయన వెంట సహాయ వ్యవసాయసంచాలకులు యశ్వంత్‌రావు, ఎఓ రాజేష్‌ఖన్నాలు ఉన్నారు.

## పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

**వెల్దండ, జూన్ 14 ప్రభాతవార్త:** వెల్దండ మండలం కంటోనిపల్లి గ్రామానికి చెందిన తోట శ్రీరాములుకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.47 వేల చెక్కును వెల్దండ మండల కేం ద్రంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు.ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, నారాయణనాయక్, నాయకులు హరికిషన్‌నాయక్, రాజశేఖర్, రాజుయాదవ్, రాంకోటి, సాల్యానాయక్, సమీర్ అహ్మెద్ షేక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## క్లాస్మేట్ ఆధ్వర్యంలో మోడల్స్, నగదు పురస్కారం అందజేత

**లింగాల, జూన్ 14 ప్రభాతవార్త :** పదవ తరగతిలో 2023 వివిధ పాఠశాలల విద్యార్థులు స్కూల్ టాపర్స్‌గా నిలిచారు. బుధవారం స్కూల్ టాపర్స్‌గా వచ్చిన విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ అచ్చంపేట ఆధ్వర్యంలో లింగాల మండల విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ వ్యవ్థాపకులు వాస రాఘవేందర్ సహకారంతో క్లబ్ డివిజన్ ఉపాధ్యక్షులు కొత్త రామకృష్ణ, కుమారుల పుట్టుపంచె సందర్భంగా ముగ్గురి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 1116 అందజేశారు. అదేవిధంగా సభ్యులు రాజు అంబట్‌పల్లి వారు ఇద్దరు విద్యార్థులు నగదు పురస్కారం అందజేశారు. విద్యార్థులు స్కూల్ టాపర్స్‌గా వచ్చిన సందర్భంగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయిన ప్రిన్సిపల్ వినోద్‌కన్నా హెచ్ఎంలు జి. శ్రీనివాసులు,ఎండి తాహెర్‌పాషా, శివ, కస్తూరి గాంధి విద్యాలయ ఎస్. శారద శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో లింగాల సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, రాష్ట్ర ప్రతినిధి కటకం వెంకట్‌రాజు, సభ్యులు పరశురామ్, ఉపాధ్యాయులు అరవింద్,పురుషోత్తం, శంకరయ్య, సుందరయ్య, సునితమ్మ, స్వరూప, చాంప్లి, అహ్మద్, భోజ్య,అబ్దుల్లా పాల్గొన్నారు.

## 38 పర్యాయాలు రక్తదానం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త:** నార్‌కర్నూల్ పట్టణానికి చెందిన ఆకుతోట రాజు బుధవారం రాజభవన్‌లో గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పుర స్కరించుకొని రాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి అత్యధికంగా 38 పర్యాయాలు రక్తదానం చేసి బాధితుల ప్రాణాలు కాపాడిన ఆకుతోటరాజుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆకుతోట రాజు మాట్లాడుతూ రక్తదానం చేసినందుకు గాను రాష్ట్ర స్థాయిలో అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఆకుతోట రాజుకు రాష్ట్ర స్థాయిలో అవార్డు దక్కడం పట్ల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు అభినందించారు.